ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 16.03.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ పర్యటనలో భాగంగా ఈరోజు రెండవ రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గంలో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు.
2. 2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ మధ్యాహ్నం ప్రకటించనుంది.
3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న హైదరాబాద్ లో భౌగోళిక, ఆధ్యాత్మిక సమ్మేళనంలో పాల్గొన్నారు.
4. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు కుమార్తె కవితను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు నిన్న హైదరాబాద్‌లోని ఆమె ఇంటి వద్ద అరెస్ట్ చేసి, ఢిల్లీకి తరలించారు.
5. మయన్మార్ లో భద్రతా పరిస్థితి గడ్డుగా ఉండటం పట్ల విదేశాంగశాఖ ఆందోళన వ్యక్తం చేసింది.

----------

**PM VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న సాయంత్రం హైదరాబాద్ మల్కాజ్ గిరి లోక్ సభ నియోజకవర్గంలో విజయ సంకల్ప భారీ రోడ్ షో నిర్వహించారు. ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకులు కిషన్ రెడ్డి, నియోజకవర్గం పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ తదితరులు ఉన్నారు. తెలంగాణలో బిజెపిని పటిష్టపరచేందుకు నరేంద్రమోదీ కృషి చేస్తున్నారు. గత రాత్రి

ఆయన రాజ్ భవన్ లో బస చేశారు. ఈ ఉదయం ఆయన నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గంలో ప్రసంగిస్తారు. సోమవారం నాడు జగిత్యాలలో ఒక ర్యాలీలో పాల్గొంటారు.

- ఎస్ ఎస్ డి

**PM KERALA**

కాగా ప్రధానమంత్రి నిన్న ఉదయం కేరళలోని పతనంతిట్ట జిల్లాలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పథనంతిట్ట, మావెలిక్కర లోక్‌సభ నియోజకవర్గాలలో ఎన్‌డిఎ అభ్యర్థుల ప్రచారంపై దృష్టి సారించి రాష్ట్రంలో ఎన్‌డిఎ ప్రచారానికి పెద్ద ఎత్తున ఊపునిచ్చారు. లక్ష మంది పార్టీ కార్యకర్తలు హాజరైన బహిరంగ సభలో నరేంద్రమోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కేరళ నుంచి బీజేపీ సీట్లు గెలుచుకుంటుందన్నారు.

NSD

**Election Commission**

2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ఈరోజు ప్రకటించనుంది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మధ్యాహ్నం ఈ ప్రకటన విడుదల చేయనున్నారు. లోక్‌సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా కమిషన్ ప్రకటిస్తుంది.  ప్రస్తుత లోక్‌సభ పదవీకాలం ఈ ఏడాది జూన్ 16వ తేదీతో ముగియనుంది. 2019లో ఏప్రిల్, మే నెలల్లో ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. ఈసారి కూడా ఏప్రిల్, మే నెలల్లో పలు దశల్లో పోలింగ్ నిర్వహించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

- ఎస్ ఎస్ డి

**PREZ- MAHOTSAV:**

హైదరాబాద్ సమీపంలోని చేగూరు వద్ద కాన్హా శాంతి వనంలో నిర్వహిస్తున్న భౌగోళిక ఆధ్యాత్మిక మహోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న పాల్గొన్నారు. హైదరాబాద్

శివార్లలో ఉన్న హార్ట్ ఫుల్‌నెస్ ప్రధాన కార్యాలయమైన కన్హ శాంతి వనంలో ప్రారంభమైన నాలుగు రోజుల ఈ ఆధ్యాత్మిక సమ్మేళనం రేపటి వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమం ఆధ్యాత్మికవేత్తలను, గురువులను ఒకే వేదికపైకి తీసుకువస్తోంది. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, శ్రీరామచంద్ర మిషన్, తదితరుల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల 300 మందికి పైగా ఆధ్యాత్మిక గురువులు, దాదాపు లక్ష మందికి పైగా ప్రజలు ఈ మహోత్సవానికి హాజరౌతున్నారు.

NSD

**VP-VISIT**:

ఉపరాష్ట్రపతి జగదీప ధనకడ్ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు హైదరాబాదులో పర్యటించనున్నారు. ధన్కడ్ కన్హా శాంతి వనంలో అంతర్జాతీయ ఆధ్యాత్మిక మహోత్సవం కార్యక్రమాలలో పాల్గొంటారు.

**NSD**

## Amit Shah

భారత రాజకీయాల్లో నల్లధనం ప్రభావాన్ని అంతమొందించేందుకు ఎలక్టోరల్ బాండ్లను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీం కోర్టు ఆదేశాలను తాము పూర్తిగా గౌరవిస్తున్నామని చెప్పారు. ఎలక్టోరల్ బాండ్లను పూర్తిగా రద్దు చేసే బదులు దాన్ని మెరుగుపరచాల్సి ఉందని భావిస్తున్నట్లు చెప్పారు. నిన్న కొత్త ఢిల్లీలో మీడియా బృందం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గురించి అమిత్ షా ప్రస్తావిస్తూ, ప్రతిపక్ష పార్టీ నాయకులు రాజకీయ విరాళాలను నగదు రూపంలో తీసుకుని, ఆ విరాళం నుండి కేవలం కొద్ది మొత్తాన్ని పార్టీ పేరు మీద డిపాజిట్ చేసి మిగిలిన మొత్తాన్ని వారి స్వంత జేబుల్లో వేసుకుంటారని ఆరోపించారు. మొత్తం 20 వేల కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్లలో బిజెపికి దాదాపు ఆరు వేల కోట్ల రూపాయలు వచ్చాయని ఆయన అన్నారు. 303 మంది ఎంపీలు ఉన్నప్పటికీ బీజేపీకి ఆరు వేల కోట్ల

రూపాయలు వచ్చాయని, మిగిలిన 242 మంది ఎంపీలకు 14 వేల కోట్ల రూపాయలు వచ్చాయని షా వివరించారు.

- ఎన్ ఎస్ డి

**NT.KAVITHA**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు కుమార్తె కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు నిన్న హైదరాబాద్‌లోని ఆమె ఇంటి వద్ద అరెస్ట్ చేసి, ఢిల్లీకి తరలించారు. ఈ ఘటనపై న్యాయపరంగా వ్యవహరిస్తామని బీఆర్ఎస్ నేతలు, కవిత కుటుంబీకులు చెప్పారు. కవిత అరెస్టును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కవిత తరపు న్యాయవాది తెలిపారు. BRS దీనిని రాజకీయ కుట్రగా అభివర్ణించింది. కవిత అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా అన్ని జిల్లాల్లో నిరసనలకు పిలుపునిచ్చింది. మరోవైపు విధుల్లో ఉన్న అధికారులను అడ్డుకున్నందుకు మాజీ మంత్రి కే తారక రామారావుపై కూడా ఈడీ ఫిర్యాదు చేసింది.

ఎన్ ఎస్ డి

**CINEMATOGRAPH RULES**

సినిమా సర్టిఫికేషన్ ప్రక్రియను సమగ్రంగా మెరుగుపరచడానికి సినిమాటోగ్రాఫ్ (సర్టిఫికేషన్)నిబంధనలు, 2024ను ప్రభుత్వం ప్రకటించింది. పబ్లిక్ ఎగ్జిబిషన్ కోసం చలనచిత్రాల సర్టిఫికేషన్ ప్రక్రియ మొత్తాన్ని సమకాలీన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సమగ్రంగా మార్పు చేసినట్లు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. భారతీయ చలనచిత్ర పరిశ్రమ 40 కంటే ఎక్కువ భాషలలో సంవత్సరానికి మూడు వేల కంటే ఎక్కువ చిత్రాలను నిర్మిస్తున్నది. ప్రపంచంలోని అతిపెద్ద, అత్యంత భౌగోళిక పరిశ్రమలలో ఒకటిగా ఉంది. ఈ కొత్త నియమాలు డిజిటల్ యుగం కోసం ఫిల్మ్ సర్టిఫికేషన్ ప్రక్రియను క్రమబద్ధీకరిస్తాయి.

- ఎన్ ఎస్ డి

**MEA MYANMAR**

మయన్మార్ లో పరిస్థితి గడ్డుగా ఉండడం పట్ల భారత విదేశాంగశాఖ ఆందోళన వ్యక్తం చేసింది. భద్రతా పరిస్థితి క్షీణిస్తోందని తెలిపింది. కొత్త ఢిల్లీలో నిన్న విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ విలేకరులతో మాట్లాడుతూ – పొరుగుదేశం అయిన మయన్మార్ లో శాంతి సుస్థిరతలు నెలకొనాలని, సమ్మిళిత సమాఖ్య ప్రజాస్వామ్యం ఏర్పడడం కోసం నిర్మాణాత్మక చర్చలు జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు విదేశాంగశాఖ ఒక సూచన చేస్తూ భద్రతా పరిస్థితి క్షీణిస్తున్న మయన్మార్ లోని రఖినా రాష్ట్రంలో పర్యటించవద్దని భారతపౌరులకు సూచించింది.

- ఎన్ ఎస్ డి

**US STORM**

**అమెరికాలోని మధ్య ప్రాంతంలో గల రాష్ట్రాలలో గురువారం రాత్రి తీవ్రమైన తుఫానులు, సుడిగాలుల కారణంగా ముగ్గురు చనిపోయారు. అనేకమంది గాయపడ్డారు. అనేక ఇళ్ళు, దుకాణాలు దెబ్బతిన్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చునని అధికారులు బావిస్తున్నారు. ఒహోయో రాష్ట్రంలోని లోగాస్ కౌంటిలో ఈ ముగ్గురు చనిపోయారని అధికార వర్గాలు తెలిపారు. కెంటుకీ, ఇండియానా, ఆర్కాన్సాస్ రాష్ట్రాలలో కూడా ఈ తుఫానులు విధ్వంసం సృష్టించాయి. ఇలినాయిస్, మిస్సోరీలలో సుడిగాలులు బీభత్సం సృష్టించాయి.**

**- ఎస్ ఎస్ డి**

**SANDESHKHALI-PRESIDENT**

**రాష్ట్రపతి భవస్ లో నిన్న సందేశ్ ఖాలికి చెందిన 11మంది హింసా బాధితులు రాష్ట్రపతి ద్రౌపదిముర్మును కలుసుకున్నారు. వీరిలో 5గురు మహిళలు ఉన్నారు. పశ్చిమ బెంగాల్ లో**

**ఈ సందేశ్ ఖలి ఉంది. అక్కడి షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు భద్రత కల్పించడంలో సహాయపడాలని వారు రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు. బాధితులు రాష్ట్రపతి ఒక వినతి పత్రం సమర్పించారని ఎస్సీ, ఎస్టీ సపోర్ట్ అండ్ రీసర్చ్ కేంద్రం డైరక్టర్ డాక్టర్ పార్థా బిశ్వాస్ చెప్పారు.**

**- ఎస్ ఎస్ డి**

## POSTAL WOKERS- INCOME

తపాల శాఖలో 2 లక్షల 56 వేల మంది గ్రామీణ డాక్ సేవకులకు చెందిన నూతన ఆర్థిక మెరుగుదల ప్రణాళికను కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నిన్న విడుదల చేశారు. 12, 24, 36 సంవత్సరాల సర్వీస్ కల్గిన వారి వార్షిక ఆదాయాన్ని బలోపేతం చేస్తూ, మూడు అప్ గ్రేడ్లను ఈ పథకం కింద అందిస్తున్నారు. ఈ గ్రేడ్ లు 4,320 రూపాయలు, 5,520 రూపాయలు, 7,200 రూపాయల చొప్పున ఉన్నాయి. కొన్ని భత్యాలకు అదనంగా ఈ గ్రేడ్లు ఇస్తారు. గ్రామీణ డాక్ సేవకుల ఉద్యోగ స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఈ ప్రణాళికను అమలు చేస్తున్నారు.

**- NSD**

## EVE RUSSIA ELECTIONS

రష్యాలో మూడు రోజుల పాటు దేశ అధ్యక్ష ఎన్నికలకు ఓటింగ్ జరుగుతోంది. దేశంలోని తూర్పు ప్రాంతాలైన చుకోట్కా, కమ్‌చట్కా నుండి నిన్న ఉదయం పోలింగ్ ప్రారంభమైంది. ఇది పోలాండ్, లిథువేనియా సరిహద్దులో ఉన్న రష్యన్ ఎక్స్ క్లేవ్ అయిన కాలినిన్‌గ్రాడ్‌లో ఆదివారం భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు ముగుస్తుంది. రాబోయే ఆరేళ్లకు అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు రష్యా అంతటా ప్రజలు ఓటు వేస్తున్నారు. ఈ ఎన్నికల్లో రష్యా ప్రస్తుత అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, న్యూ పీపుల్స్ పార్టీకి చెందిన వ్లాడిస్లావ్ దావన్‌కోవ్, ఎల్‌డిపిఆర్ పార్టీకి చెందిన లియోనిడ్ స్లట్స్ కీ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ రష్యాకు చెందిన నికోలాయ్ ఖరిటోనోవ్‌లు పోటీ చేస్తున్నారు. సోవియట్ అనంతర గందరగోళం నుండి రష్యాను

రక్షించినందుకు, పశ్చిమ దేశాలకు అండగా నిలబడినందుకు రష్యా ప్రజలు పుతిన్ ని మరోసారి గెలిపించనున్నారని క్రెమ్లిన్ పేర్కొంది. రష్యాలో ఆన్‌లైన్‌లో ఓటు వేయడానికి అనుమతించడం ఇదే మొదటిసారి. ఈ సౌకర్యం రష్యాలోని 27 ప్రాంతాలలో, ఉక్రెయిన్ నుండి మాస్కో స్వాధీనం చేసుకున్న క్రిమియా, డాన్‌బాస్, నోవోరోసియా ప్రాంతాల్లో అందుబాటులో ఉంది.

- NSD

## MEA HAITI

హైతీలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 24 గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. పరిస్థితిని ఈ కంట్రోల్ రూమ్ పర్యవేక్షిస్తుంది. సమాచారం, సహాయం అందిస్తుంది. నిన్న సాయంత్రం కొత్త ఢిల్లీలో మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ.... డొమినికన్ రిపబ్లిక్‌లోని శాంటో డొమింగోలో అధికారిక గుర్తింపు కలిగిన హైతీకి భారత రాయబార కార్యాలయం అత్యవసర హెల్ప్ లైన్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైతీలో 50 నుంచి 80 మంది భారతీయ సమాజం ఉందని, అవసరమైతే వారిని ఖాళీ చేయించేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. భారత రాయబార కార్యాలయం వారందరితో సంపర్కంలో ఉందని, మంత్రిత్వ శాఖ కూడా పరిస్థితిని చాలా నిశితంగా పరిశీలిస్తోందని ప్రతినిధి చెప్పారు.

NSD

### PM VISIT TELANGANA

Amidst tight security arrangements, senior BJP leader and Prime Minister Narendra Modi along with BJP Malkajgiri Candidate E Rajender held the Vijaya Sankalp Mega Roadshow in Malkajgiri constituency. The road show continued till Malkajgiri Chowrasta for about 5 kilometers. With an aim to strengthen the party in Telangana, BJP senior leader Narendra Modi has been focusing on the state and he will address two more public meetings in the next three days in the state.

Our Correspondent says the Modi-Modi chants were reverberating in the surrounding areas. Mr Modi will stay overnight at Raj Bhavan in Hyderabad and will reach Nagarkurnool tomorrow morning to address a public meeting in the SC Lok Sabha Constituency. In another event, Mr Modi will address another rally at Jagityal on coming Monday.

**M. S. LAKSHMI/HYDERABAD/MAIL/1908 HRS**

**POSTAL WOKERS- INCOME**

Union Minister of Communications Ashwini Vaishnaw today unveiled a new financial upgradation plan for over 2.56 lakh Gramin Dak Sevaks (GDSs) in the Department of Posts. The scheme offers three upgrades at 12, 24, and 36 years of service, boosting annual income by four Thousand 320 Rupees, five Thousand 520 Rupees and seven Thousand 200 Rupees. This is in addition to the existing compensation like the Time Related Continuity Allowance TRCA. The plan aims to enhance service conditions and address stagnation concerns among GDSs who are instrumental to rural postal and financial services. Government says it aims to bolster the nation's postal network for seamless service delivery in remote areas by empowering grassroots workers.

**MEA HAITI**

External Affairs Ministry has set up a 24-hour control room in view of the ongoing developments in Haiti. The control room will monitor the situation and provide information and assistance. Briefing media in New Delhi this evening, Ministry spokesperson Randhir Jaiswal said Indian Embassy at Santo Domingo in Dominican Republic which has the accreditation for Haiti has also established an emergency helpline. He said there are 50 to 80 Indian community members in Haiti. The spokesperson said the Embassy is in touch with all of them and Ministry is monitoring the situation very closely. He also said that India is ready to evacuate if required.

The contact details of the Control Room are - 1800118797 (Toll free)

+91-11-23012113

+91-11-23014104

+91-11-23017905

+91-9968291988 (Whatsapp)

situationroom@mea.gov.in

The 24-hours emergency helpline set up by Embassy of India in Santo Domingo can be accessed at the following numbers -

**EVE RUSSIA ELECTIONS**

Voting is taking place in Russia for the three-day presidential elections. The polling began this morning from the country's easternmost regions, Chukotka and Kamchatka and it will close at 11:30 PM Indian Time on Sunday in Kaliningrad -- a Russian exclave bordering Poland and Lithuania. People across Russia are voting to elect their President for the next six years. The candidates who are contesting for the top state post in the election are Russia's incumbent President Vladimir Putin, New People's Party's Vladislav Davankov, LDPR party's Leonid Slutsky and Communist Party of Russia's Nikolay Kharitonov. The Kremlin says, Mr Putin, is set to win because he commands support across society for rescuing Russia from post-Soviet chaos and standing up to the West. This is the first time Russia is using an option to vote online. The option is available in 27 Russian regions and Crimea, Donbass and Novorossia which Moscow annexed from Ukraine. <><><>

**MEA MYANMAR**

External Affairs Ministry today said the situation in Myanmar remains a cause of concern because of the deterioration in the security situation. Addressing media in New Delhi, Ministry spokesperson Randhir Jaiswal said India wants peace and stability in the neighbouring nation, as well as constructive dialogue and inclusive federal democracy to be established through dialogue. Earlier, External Affairs Ministry had issued an

advisory for Indian citizens, urging them not to travel to Myanmar's Rakhine state amid the deteriorating security situation. Replying to a query, the spokesperson said India is pressing very hard with the Russian authorities for early discharge of its people who are stuck there. He said about 20 people have approached the Ministry to get back to India and two persons have passed away. Mr Jaiswal informed that the paperwork of their mortal remains has been done and the funeral agency has handed over the bodies. He added that the mortal remains will reach India by the end of this week. On National Security Advisor Ajit Doval's visit to Israel, the spokesperson said Prime Minister Narendra Modi is invested in promoting peace and stability in the region. He said Mr Modi has been in touch with several Arab leaders in this connection. He said the NSA's visit to Israel took place at the onset of the holy month of Ramadan. Mr Doval called on the Israeli Prime Minister and also met with his Israeli counterpart during the visit.

**CINEMATOGRAPH RULES**

Government has notified the Cinematograph (Certification) Rules, 2024 to comprehensively improve the film certification process. Information and Broadcasting Ministry said the Rules have been comprehensively overhauled in order to improve and contemporize the entire process of certification of films for public exhibition. The Indian film industry is one of the biggest and most globalised industries in the world producing more than three thousand films annually in more than 40 languages. These new rules aim to streamline and modernize the film certification process for the digital age, keeping pace with the emerging technologies and advancement in film sector. The key aspects include reduction in time-lines for the processing of film certification and adopting complete digital processes for eliminating all transactional time. Movies and feature films will have accessibility features for certification to make it inclusive for differently-abled persons, as stipulated in the guidelines issued in this regard from time to time.

**NT.KAVITHA**

BRS MLC and former MP  and daughter of BRS Chief K Chandrasekhar Rao, K Kavitha has been arrested by Enforcement Directorate (ED) from her Hyderabad house. The ED officials have shifted Ms Kavita to Delhi this evening. BRS leaders and Kavita's family said that they will deal the matter legally. Kavita's advocate said they will move to Supreme Court against the arrest.

The BRS has termed it as political conspiracy and also called for protests in all districts against the alleged illegal arrest of BRS leader Kavita. Meanwhile, ED also lodged a complaint against former Minister K Taraka Ramarao for obstructing officials on duty.

**SANDESHKHALI-PRESIDENT**

As many as 11 victims of violence including five women from Sandeshkhali met President Droupadi Murmu in Rashtrapati Bhawan today and sought her intervention to safeguard the Scheduled Caste and Scheduled Tribe community in Sandeshkhali, West Bengal. Director of the Center for SC/ST Support and Research Dr Partha Biswas, said that the victims submitted a memorandum to President Murmu.

**US STORM**

In US, at least 3 people were killed and many others injured as severe storms with tornadoes tore through several central states and damaged homes and businesses in the night on Thursday. Authorities expressed fear that death toll may rise. According to official sources, the three deaths came in Logan County, Ohio. The storms also left trails of destruction in Kentucky, Indiana and Arkansas. Tornadoes struck in Illinois and Missouri. According to National Weather Service, more severe weather was forecast Friday for parts of the South, with the possibility of damaging winds and isolated tornadoes.

**NEWS SERVICES DIVISION**

**ENGLISH : 0605 HRS 16.03.2024**

THIS IS AKASHVANI;
THE NEWS READ BY **TANVI KHURANA.**

The Election Commission will announce the schedule for General Elections 2024 today. The announcement will be made in the afternoon at Vigyan Bhawan in New Delhi. Along with Lok Sabha polls, the Commission will also declare the schedule for assembly polls to be held in some States. The term of the current Lok Sabha is going to end on the 16th of June this year. In 2019, the Lok Sabha elections were held in seven phases during April and May. It is expected that this time as well, polling will be conducted in several phases in April and May.

**<><><>**

Senior BJP leader and Prime Minister Narendra Modi will reach Nagarkurnool today. On the second day of his Telangana visit, Mr. Modi will address a public meeting in the Nagarkurnool Lok Sabha Constituency this morning. He stayed last night at Raj Bhavan in Hyderabad. Earlier, Narendra Modi along with BJP Malkajgiri Candidate E Rajender held the Vijaya Sankalp Mega Roadshow in Malkajgiri constituency yesterday. The road show continued till Malkajgiri Chowrasta for about 5 kilometers. With an aim to strengthen the party in Telangana, BJP senior leader Narendra Modi has been focusing on the state. He will address one more rally at Jagityal on Monday.

**<><><>**

Union Home Minister Amit Shah has said that electoral bonds were introduced to end the influence of black money in Indian politics. Noting that he fully respects the Supreme Court order on electoral bonds, Mr Shah said, he feels that instead of completely scrapping the electoral bonds, it should have been improved. He was speaking at a programme organised by a media group in New Delhi yesterday.

Referring to the Congress, Mr Shah alleged the leaders of the opposition party used to take political donation in cash because out of a donation, they used to deposit a mere amount in the name of the party and the rest in their own pockets. He said, out of the total 20 thousand crore rupees electoral bonds, the BJP has got approximately six thousand crore rupees. Mr Shah said, BJP has got six thousand crore rupees despite having 303 MPs and the rest got 14 thousand crore rupees against 242 MPs. The Home Minister said, once the accounts are settled the opposition will not be able to face the public and media.

**<><><>**